# ఊపిని ప్రసాదించింది

వై. రఘునాథరావు



మొదటి బహుమతి
పొందిన కథ

ఆ ఉత్సవం నాటి సాయంత్రం బజారంతా క్రిక్కిరిసి ఉంది. ఎక్కడా నడవడానికి కూడా జాగా లేదు. స్త్రీ, పురుషభేదం లేకుండా జనం ఒకరి నొకరు రాసుకు తిరుగుతున్నారు. ఆకాశంలో ఉండాల్సిన ఇంద్ర ధనస్సు నేలమీద జారిపడి తునాతునకలై తన రంగులన్నిటినీ రోడ్డుమీద జల్లింది.

ప్రసాదరావు తొడుక్కున్న ఖాకింటి చొక్కా, పంట్లాము, ఆ తొక్కిడికి పూర్తిగా నలిగిపోయాయి. అతనింకా పాటిని కాపాడు కోవా



లనే ఉద్దేశంతో ఎదురుగా వస్తున్న ఒక పులివేషం బృందాన్ని తప్పుకుందామని రోడ్డు పక్కకి గెంతబోయి ఒక పల్లెపడుచుమీదపడ్డాడు. ఆమె కోపంగా వెనక్కి తిరిగి ప్రసాదరావు వైపు కొరకొర చూసి "గం పాడు బుద్ధులమ్మా!" అని ఛక్కున నవ్వి వయ్యారంగా ముందుకు సాగిపోయింది. ఆమె తలకు రాసుకున్న కచ్చికూన అతని చెంపనంతా జిడ్డు చేసింది. జేబు రుమాలుతో ఆ జిడ్డు తుడుచుకుంటూ కాసేపు ఊపిరి తీసుకోడానికి ఎక్కడైనా జాగా దొరుకుతుందేమో అన్నట్లు అతడు నాలుగు వైపులా చూసేడు.

"రండి బాబూ రండి లక్కీ ఛాన్స్ — లక్కీ ఛాన్స్. బేడకి అయిదు బేడలు — పావలాకి అయిదుపావలాలు — ఐదు రూపాయలకి పాతికా - తంత్రం లేదూ మంత్రం లేదూ - మీ చేతుల్తోనే కవర్లు తీయండి - లక్కీ ఛాన్స్. లక్కీ ఛాన్స్" అని దగ్గరోని ఒకస్టాలులోంచి కేకలు వినిపిస్తున్నాయి. అక్కడా 'జనం గుంపులుగానే ఉన్నారు. గాని తొపుడు లేదు. అంతా తనవైపు వీపులుతిప్పి ముందుకు వంగి నిల్చున్నారు. డబ్బుల శబ్దం గలగలా వినిపిస్తోంది. ప్రసాదరావు అక్కడికి నడిచి నిల్చున్నవారిలో ఇద్దరి తలల మధ్యలిన తల దూర్చేడు.

ఒక నలుచదరం బల్లమీద ఒకటి నుంచి పదిదాకా అంకెలు పది గళ్లలో రాసి" ఉన్నాయి. ఆ బల్లకి ఒకవైపు ఒక గళ్ళ లుంగీ, బనియనూ తొడుక్కున్న ఆసామీ ఒకడు సొమ్ము లెక్కపెడుతూ కూర్చున్నాడు. మధ్యపాపిడి, నొక్కు నొక్కుల జుట్టు. నోట్లో బారెడు చుట్ట ఉంది. వయసు కొస్త మీరినా శరీరంమీది కండలు ఇంకా సడలలేదు. మధ్యమధ్య చుట్ట బయటకితీసి ఒత్తుగా ఉన్న మీసాలని పక్కకి తోసి తుపుక్కున ఉమ్మి, చుట్టని మళ్ళీ యధాస్థానంలో ఉంచుతున్నాడు. బల్లకి మిగిలిన మూడువైపులా ముగ్గురు మనుష్యులు చుట్టూకూడిన జనందగ్గర సొమ్ము వసూలు చేస్తూ వాళ్ళే అంకె చెబితే ఆ అంకెలో సొమ్ముంచుతున్నారు. కూర్చున్న ఆసామీ పక్కనే ఒక తెరచిన ట్రంకు పెట్టె ఉంది. అందులో వరసాగ్గా కొన్ని కవర్లు ఉన్నాయి. సొమ్ముకడుతున్న వాళ్లలో ఒకడు అందులోంచి ఒకకవరు బయటకుతీసి అతడికిచ్చేడు. గళ్లలుంగీ ఆ కవరుని విలాసంగా మూడుసార్లు దులిపి దానిలోంచి ఓ అయిదు అట్టముక్కలు బయటికితీసేడు —

"మూడైదులూ, ఒక రెండూ, ఒక తొమ్మిదీ" అని ఆ అట్టముక్కల్ని ఆయా గళ్లలోకి విసిరేడు. "ఈ బేడ ఎవరిది? యీ అరణాలు తీసుకోండి — పంతులుగారూ, ఇదిగో మీ రూపాయికి మరోరూపాయి — ఇదిగో మల్రోడా, నీ పావలాకి అర్ధరూపాయి..." అలా సాగుతోంది వ్యవహారం అంతా ఒక పద్ధతిలో. "సాబ్ సఫా అన్నాడు ఆఖరికి సొమ్ము పంచుతున్న వాళ్లలో ఒకడు. మళ్ళీ ప్రారంభమైంది. "కట్టండి బాబూ కట్టండి — లక్కీ ఛాన్స్, లక్కీ ఛాన్స్ — బేడకి అయిదు బేడలూ.."

ప్రసాదరావు ఒక చిన్న నవ్వు నవ్వేడు. అతడెప్పుడూ ఇటువంటి సాలెగూళ్ళలో ఒక పురుగవలేదు. తనికి జ్ఞానంవచ్చిన దగ్గర్నుంచి నేటివరకూ ఒక్క సిగరెట్టయినా తాగలేదు. ఒక పరస్త్రీనైనా అనవసరంగా తాకలేదు. కాఫీతప్ప మరే నిషా చేసే పానీయమూ పుచ్చుకోలేదు — గుర్రపు పందాలు కాని — చివరకి టి. బి. స్వీప్ లుకూడా అతనెప్పుడూ కట్టడం ఎవరూ ఎరగరు. ఇంత కట్టుదిట్టమైన పెద్దమనిషిని ఆ ఊళ్ళో అంతా ప్రసాదరావుగురించి చెప్పుకుంటున్నందుకు ఆయనలో కొస్త అహం ఉందంటే మనం ఆయన్ని తప్పక క్షమించవచ్చు. ఇంతకీ ప్రసాదరావులోని ప్రత్యేకత ఏమిటంటే నైతిక పతనంలో ఉన్న వ్యక్తుల్ని అతను అసహ్యించుకోడు. వాళ్లని చూసి జాలిపడతాడు సానుభూతి చూపిస్తాడు. వాళ్లని మళ్ళీ సరైనమార్గంలోకి

# ★ ఊరు నిద్రపోయింది ★

వేయడానికి ప్రయత్నిస్తాడు. అతడి హృదయం బయటికి ఇరుకుగా కనిపించినా లోపల చాలా విశాలమైందని సమాజమంతా ఒప్పుకుంది. చాలాసార్లు ఆ విశాలత, హృదయంలో జాగాచాలక అతడి పెదిమలదాకా వచ్చేసి అక్కడినించి ఒక మందహాస రూపంలో వెలువడుతుంటుంది.

గుంపులోంచి ఒకాయన పెదిమలు కొరుక్కుంటూ వెనుతిరిగేడు. ప్రసాదరావు జాలిగా నవ్వేడు. పోతున్నవాడల్లా ప్రసాదరావు నవ్వును చూసి ఆగేడు.

"ఏమిటి పోయింది?" అన్నాడాయన.

"అబ్బే! నే నిప్పుడే వచ్చేను"

"అయితే నేనో మాట చెప్తాను వింటారా?"

"ఏమిటది?"

ఆయన ప్రసాదరావు రెక్క పుచ్చుకొని గుంపులోంచి జరజర బయటికి తీసుకొని వచ్చేడు.

"చూడండి. మీ రెవరో నాలాటి అమాయకులు లాగున్నారు. ఈ ముండాకొడుకులు అరగంటలో నా పదిరూపాయలు అర్పేశారు. మీరుకూడా ఈ రొంపిలోకి ఎందుకు దిగుతారు?" అన్నాడు.

"అబ్బే. మీకా అనుమానం ఎందుకు ఉండాలి? నే నిలాటి జూదాల్లో ఎప్పుడూ ఇరుక్కోను. అంతమంది జనంకూడుతే, లోపల ఏముందో అని చూడడానికి నిల్చున్నానంతే!"


ఆయనొకసారి నిట్టూర్చి "మీరెంత అదృష్టవంతులు!" అన్నాడు.

"మరి వెళ్తా"

"వెళ్లండిగాని మళ్లీ రాకండి" అని సున్నితంగా ఓ చివాటుపెట్టేడు ప్రసాదరావు. ఆయన ముఖం కొద్దిగా ఎరుపెక్కింది. వెళ్లిపోతున్నవాడల్లా కాసేపు తటపటాయించి మళ్ళీ వెనక్కి వచ్చేడు.

"చూడండి...మరేం లేదూ....మీ కభ్యంతరం లేకపోతే...మరి...ఓ కప్పు కాఫీ ఇప్పిస్తారూ?" అన్నాడు పక్కనున్న దుకాణంవైపు చూస్తూ.

"అయ్యో! ఎంతమాట. ఇందండి. ఈ పావలా తీసుకవెళ్లండి."




ఆయన చెయ్యిచాచి పావలాకాసు అందుకుని చటుక్కున జేబులో దాచేసుకున్నాడు దొంగతనం చేసినవాడిలాగు. ప్రసాదరావు ముఖం చూడకుండానే "మరి వస్తానుసార్" అన్నాడు.

"మీ పేరు చెప్పేరు కాదు."

"నన్ను జగన్నాథం అంటారండి" అని ప్రసాదరావుగురించి మరేమీ అడక్కుండా గుంపులోకి కలిసిపోయేడాయన.

"ఆ పావలా కాసు నాది..." అన్నాడెవడో గుంపులో గట్టిగా.

"పోవయ్యా అది నే కడితేను. ఏం నరసయ్యా! నేను కట్టడం నువ్వు చూడలేదూ?" అన్నాడు మరొకడెవడో.

"ఈ తప్పులు నాదగ్గ ఉడకవురోయ్ సామీ! అపావలా ఇటివ్వండి"

"ఏటయ్యా నీ దబాయింపు! అది నాదంటుంటేను!"

గొంతుకలు హెచ్చేయి. కొట్లాట ప్రారంభం అయింది. నాలుచుట్టూ ఉన్న గుంపు లావయింది.

"ఒరేయ్ వీరాస్వామీ! ఆ గలభా ఏమిటో కాస్త కనుక్కో" ఆ సింహగర్జనకి ప్రసాదరావు ఉలికిపడి వెనక్కి చూసేడు. తన వెనకనే సబిన్స్పెక్టరు రామమూర్తినాయుడు సిబ్బందితో నిలబడివున్నాడు.

"గుడ్ ఈవెనింగ్ సార్" అన్నాడు నాయుడు.

"గుడ్ ఈవెనింగ్. ఏమిటి విశేషాలు?"

"ఆ! మా లైనులో విశేషాలకేమి కొదవ లేండి? ఇప్పుడు మీ ఎదురుగా జరగబోయే ఈ విశేషం చూడండి. ఏమోయ్ వీరాస్వామీ! ఎవరాకొట్లాట?"

"మన అప్పలనరసయ్య ఇక్కడ లాటరీ పెట్టేడండీ" అన్నాడా గుంపులోంచి కానిస్టేబు వీరాస్వామి.

"సరిసరి. మరేం చెప్పక్కర్లేదు లే. ఇంకా చూస్తావేమిరా! ఇక్కడున్న పోరంబోకు అందర్నీ లాఠీఛార్జి చెయ్యండి" అన్నాడు గట్టిగా నాయుడు. లబో లబోమని ప్రేక్షకమహాశయులూ, నటకులూ ఎక్కడ వాళ్లక్కడ చెల్లాచెదరై పోలీసులు లాఠీలు ఎత్తకముందే రంగస్థలం అంతా ఖాళీ చేసేశారు. బల్లదగ్గర అప్పలనరసయ్య, అతడి ముగ్గురు అనుచరులూ మిగిలేరు. సబిన్స్పెక్టరు తాపీగా అక్కడికి నడిచేడు.

"ఏరా నరిసిగా! లైసెన్సుందా?" అన్నాడు.

"బాబ్బాబు. ఈ ఒక్క రోజుకి మాత్రం నన్నొదిలిపెట్టండి. పిల్లలుగలోణ్ణి. తమరు క్షమించకపోతే మలమల మాడిపోతాను" అన్నాడు నరసయ్య.

"వీరాస్వామీ!"

"సార్!"

"ఈ వెధవని ఠాణాకి తీసుకవెళ్లి నేవచ్చేదాకా లాకప్‌లో ఉంచు."

ప్రసాదరావువైపు తిరిగి "వస్తానుసార్" అంటూ ముందుకు సాగేడు పరివార సమేతంగా.

"పదవోయ్ పద. నీలాంటి కొంపలార్పే వాళ్లు ఉన్నన్నాళ్లు మరీఊరు బాగుపడదు" అన్నాడు వీరాస్వామి.

"సాల్లేవోయ్. మా సెప్పొచ్చేవ్. ఒకరంగా - నేనలా ఓ చక్కరు కొట్టుకొత్తాను - అందాకా దుకాణం కొంచెం చూస్తుండు." అంటూ నరసయ్య తుండుగుడ్డ పైమీద వేసుకుని లేచేడు. తాపీగా ప్రసాదరావు దగ్గరకివచ్చి "చూస్తున్నారా బాబూ! దుకాణంతీసి రెండు గంటలేనా అయిందో లేదో రెండొందలు లోటొచ్చింది. ఇంతలో ఈ పోలీసోళ్ల పోరు! ఇలాగైతే మాలాటి బీదోళ్లు బతకడం ఎలా?" అన్నాడు.

"సుద్దబద్దం. పిడిమాటలు నమ్మకండి పంతులుగారూ! దొంగ వెధవ. ఇప్పటికే ఎంతమంది దీపాలార్పేడో వీడు!" అన్నారెవరో గుంపులోంచి.

"నాకొడు రూపాయి పావలా కొట్టేసినాడు బాబూ" అన్నాడొకడు.

పోవోయ్. రూపాయిపావలా అంటావు. నాది పదిహేనురూపాయలు పోయేయండీ" అన్నాడు మరొకడు. నా సొమ్ముపోయిందంటే నాసొమ్ముపోయిందంటూ అంతా ప్రసాదరావు చుట్టూకూ చేరేరు అతడు వాళ్లందరికీ సొమ్ము పంచబోయినట్టు.

"ఏవోయ్ నరసయ్యా. నీ పేరు నరసయ్యే కదూ! ఇటు చూడు. నీ మీద ఎంతమంది ఫిర్యాదు చేస్తున్నారో!" అన్నాడు ప్రసాదరావు.

"అంతా దొంగ దావాలు బాబూ! రూపాయిపోతే పదిరూపాయలు పోయేయంటారు" అన్నాడు నరసయ్య.

"అదిగో అక్కడే మళ్ళీ! పదిరూపాయలూ సొమ్మే. రూపాయీ సొమ్మే. ఇలా అన్యాయంగా నలుగురినోళ్లూ కొట్టేకంటే కాస్త గౌరవంగా బతకరాదోయ్?"

"అదేటి బాబూ అలా శెలవిత్తారు! నా వృత్తి అరిది. మా కేటి మీలా సదువులున్నాయా, ఆస్తులున్నాయా, సెప్పండి?"

"అక్కే అదే. ఆ వృత్తేదో పోలీసుస్టేషన్లో తేల్చుకుందిపద" అన్నాడు వీరాస్వామి.

"బాబ్బాబు. మీ పాదాలట్టుకుంటాను. ఇనస్పెక్టరు బాబుతో కాస్త సెప్పి నన్నొదిలించరూ. మీ పేరు సెప్పుకో యీ రత్తిరి ఇంట్లో దీపమెట్టుకుంటాను. ఈ రత్తిరి తర్వాత మళ్ళీ దుకాణం మెడితే ఒట్టు." అన్నాడు వరసయ్య.

"అదిగో మళ్ళీ! నువ్వు మరి దుకాణం తెరవనూ అంటేనే ఆయనతో ఏదో కాస్త చెప్పిచూస్తాను. లేకపోతే నీదారి నీది. నాదారినాది"

"నిత్తెం. నిత్తెం. తమరెలా అంటే అలానే కానివ్వండి"

"అయితే పద నువ్వు ఠాణాలోఉండు. నేనో గంటలో అలా తిరిగొచ్చి నాయుడుగారితో చెప్పిచూస్తాను."

వీరాస్వామీ, అప్పల వరసయ్యా ఠాణానికి పోయేరు.

"మీరు మరీ అమాయకులండీ. జూదగుండి లెధవకి కనికారం చూపించడం ఏమిటండీ?" అన్నాడొకడు.

"అక్కడే మీకూ నాకూ తేడావొస్తుంది. చూడండి. వాడూ మనలాంటి వాడే. మనిషై పుట్టేక తప్పులు చెయ్యకుండా ఉంటామా? జూదగుండి వాడని వాణ్ణి అంటున్నారు. మరి ఇక్కడ ఇంత సేపూ జూదమాడిన ఈ మూకో! వీళ్ళనేమంటారు? కాస్త ఆలోచించండి."

ప్రసాదరావు సాలోచనగా నలుగురివైపూ చూస్తూ కళ్ళజోడు తీసి అద్దాలు తుడిచి, దాన్ని మళ్ళీ యథాస్థానంలో ఉంచి ముందుకు సాగేడు. అప్పుడే చీకటి పడుతోంది. బజారులో వారులు తీర్చిన ఉత్సవంనాటి రథాలన్నీ విద్యుద్దీపాల కాంతుల్లో గంభీరంగా మెరుస్తున్నాయి. జనసమ్మర్దం లావవుతోంది. ప్రసాదరావు రథాలమీద బొమ్మలన్నిటినీ ఒకదాని తర్వాత ఒకటి చూసుకుంటూ ఇంటి దారి పట్టేడు.

* * *

వీధిసావడిలో కొందరు విద్యార్థులూ, లోటరీ క్లబ్బు అధ్యక్షుడు అచ్యుతం అతడికోసం నిరీక్షిస్తున్నారు.

"అరెరె. మీరంతా ఎంత సేపాయి వచ్చేరు? క్షమించాలి" అన్నాడు ప్రసాదరావు గుమ్మం దాటుతూ.

"మరేం గాభరా పడకూ. మేమంతా ఇప్పుడే అయిదూ పదీ నిముషాల క్రితం వచ్చేం." అన్నారు అచ్యుతంగారు.

"ఊరక రారు మహాత్ములు..."

"అబ్బే. అంత అవసరమైన పనేమీ కాదు రేపు మన క్లబ్బు ఆధ్వర్యం మీద ఎ. ఐ. ఆర్. ఎ. ఇండియా బ్రాంచి సెక్రటరీ టెండుల్కర్ గారు మన ఊరు వస్తున్నారు. ఆ మీటింగ్కి నువ్వు స్వాగత పత్రం చదువుతే బాగుంటుందని..."

"ఎంతమాట! మన్నించడం, నేను కాదనడమూనా? అలాగే కానీయ్."

"మరి నే వెళ్తానూ?"

"అదేమిటోయ్! కానివ్వండి కాఫీటీలు గాని తొందరేమిటి?"

"లేదోయ్! బజారులో కొంచెం పనుంది." అచ్యుతంగారు వెళిపోయేరు.

"మీరెందుకొచ్చేరోయ్? నాటకం టిక్కెట్లా, చందాలా?" ఈ హాస్యానికి విద్యార్థులంతా ఫక్కున నవ్వేరు.


"చందాలేనండి. మొన్నటి పంజాబు వరదలకి మనకి తోచిన సహాయం మనమూ చేదామని..." అని నాన్చేడు అందులో ఒకడు.

"దానికభ్యంతరమూ? అలాగే కానివ్వండి. ఎంత? నా పేర ఓ అయిదు రాసుకుంటారా?"


విద్యార్థులు కూడా వెళిపోయేరు.

బావమరది సావిట్లోకి వస్తూ "ఏం బోయ్ బావా! నువ్వీ ఊళ్ళో ఇంత ఘరానాగా


# ఫిలిప్స్ రేడియోలు



1956



116 మోడల్ 4 వాల్వుల డ్రైబ్యాటరీ లేక కరెంటురేడియో రు. 175 ★ 345 B మోడల్ 5 వాల్వుల డ్రైబ్యాటరీ లేక కరెంటురేడియో రు. 295

PHILIPS

కృష్ణాజిల్లాకు ఆథరైజ్డు డీలర్లు:- మోడరన్ ఆటోస్టోర్సు

కాన్వెంటు వీధి విజయవాడ - 1.

# విచిత్ర సంక్రాంతి

## పి. గణపతిశాస్త్రి

గణగణ గంగిరెడ్ల మెడ గంటలు మెల్లగ మ్రోగ! విశ్వలాం
గన లపరంజి బొమ్మల నిగారము లొల్కుచు నిల్చు మాగృహాం
గణముల దీయతీయని సనాయి మనమ్ముల హాయినించె! తో
రణగణ శోభలో పసిమిరంజిలు పందిళులయ్యె వాకిళుల్!

రంగుల రంగవల్లిక హొరంగుల గుమ్మడిపూల నవ్వు రే
కం గిలిగింత పెట్టె జిరుకన్నెల వోలిక గొబ్బిళుల్! మనో
రంగములో మెరుంగు లెగురన్ వరికుచ్చుల బిచ్చుకల్ చెలం
గం గనుదోయి దోచెను! జగమ్మొక మోహన వర్ణచిత్రమై!

చిక్కని మంచు నిల్పిన విచిత్ర సరోవరమైన విశ్వమం
దొక్కొక చో సువర్ణకమలోజ్జ్వలమై చలిమంట దోప, గం
పెక్కన వేగుబోక విహరించె వినీల విహంగపాళి! న
ల్దిక్కుల బాలఖేల నినదించె నవోదయ రాగవీథులన్!

ఎందరు దక్షిణాపథ మహేంద్రులవోలె వెలింగిరో! పురా
సుందర సంస్కృతి స్థిర యశోమయులై జ్వలియింతు రాంధ్రసం
క్రందన సాతవాహన ధరాపరమేశులు! వారి వైభవా
నందము తథ్యమై తెలుఁగునాట మహోదయమై వెలుంగుతన్!

## ★ ఊరు నిద్రపోయింది ★

బతుకుతున్నారని ముందే తెలిసిఉంటే నా చెల్లెల్ని ఇవ్వకపోయి ఉందును సుమా!" అన్నాడు.

"ఏం?" అన్నాడు ప్రసాదరావు నవ్వుతూ.

"ఏమేమిటి? నాతో పోట్లాడడానికి నీకు తీరుబడి ఉండటం లేదూ?" అన్నాడాయన.

"ఇప్పుడేనా మించిపోయిందేమీ లేదోయ్. మా చెల్లెలిచేత ఓ విడాకుల అర్జీ కోర్టులో దాఖలు చేయించు."

"నాకు విడాకులు తర్వాత ఇద్దరు గాని, వేణ్ణీళ్లు చల్లారి పోతాయ్. ముందు స్నానానికి లేవండి" అంది ప్రసాదరావు భార్య.

అంతా భోజనాలు చేసి తమలపాకులు వేసుకుంటుంటే అప్పన్న వచ్చేడు.

"అదుగో అప్పన్న వచ్చేడు. అప్పన్నా! ఆ బెడ్డింగూ, ట్రంకుపెట్టే జట్కాలో సర్దు. చూడూ, ఈ రాత్రికి ఆ ఊళ్లోనే వీళ్ళింట్లో పడుక్కుని పొద్దున్నే వాళ్లు పెట్టిన అన్నం తిని తిరిగిరా."

"అలాగే బాబూ." అన్నాడు అప్పన్న.

అన్నయ్య జట్కా ఎక్కుతుంటే "వీడిచేత ఆయన మర్చిపోయిన పట్టుపంచ పంపించేయి అన్నయ్యా" అన్నది ప్రసాదరావు భార్య.

"అలాగే. వస్తానండీ బావగారూ" అన్నాడు బావమరది. జట్కా వెళ్ళిపోయిన కొద్దిసేపటికి.

"అరెరె. అప్పన్నని అడుగుదామనుకుంటూ మర్చిపోయేను చిన్నిగాడి కివాళ మధ్యాహ్నం ఓ అయిదురూపాయల నోటిచ్చి అయిదు నోట్లు ఎక్కడేనా మార్చి తీసుకరమ్మన్నాను. వాడింతవరకూ ఏం చేస్తున్నట్టు?" అన్నాడు ప్రసాదరావు భార్యతో.

"ఏమో. నాకేం తెలుస్తుంది? అయినా కుర్రవెధవ చేతులో పండుగపూటా ఐదు రూపాయలు పెడితే వాడూరుకుంటాడా?" అందామె.

"వాడలాంటి రకం కాదే! ఏమిటో గోల! ఏదీ! నా చొక్కా ఇలా తీసుకురా. వాడింటికి వెళ్ళి కనుక్కొవస్తాను." అన్నాడు ప్రసాదరావు

ఆమె చొక్కా అందిస్తూ "ఆ పక్క జేబులో ఏభై రూపాయలున్నాయి. అంత సొమ్ము జేబులో ఉంచుకొని ఎందుకు తిరుగుతారు?" అంది.

"కొంచెం పనుంది" అన్నాడతను చిరునవ్వుతో.

"ఏమిటో ఆపని ?"

"చెప్పుకో చూదాం ?" అంటూ ఆమె ముగ్గని సున్నితంగా చేతి వేళ్లతో లాలించి వీధి అరుగుమీదికి వచ్చేడు.

"ఆ, ఆ! తెలిసింది తెలిసింది." అన్నదామె.

గుమ్మం దిగుతున్నవాడల్లా దప్పున ఆగి వెనక్కి తిరిగి "ఏమిటో?" అన్నాడు ఇంకా నవ్వుతూనే.

"ఫోండి. ఇవాళ నాకో మాంచి చీర కొని తీసుకొస్తారు. అవునా?" అంది.

"మొత్తానికి అసాధ్యురాలివే! అన్నట్టు చెప్పడం మర్చిపోయేను. ఇవాళ నేనూ, సుబ్బారావుగారూ, రెండో ఆట సినిమా ప్రోగ్రాం పెట్టుకున్నాం. తిరిగొచ్చేసరికి కొంచెం ఆలస్యం అవుతుందేమో!"

ఆమె ఒక నిట్టూర్పు విడిచి తలుపు వేసుకుంది. వీధి మలుపు తిరిగి ప్రసాదరావు పోలీసు ఠాణావైపు బయలుదేరేడు.

*　　　*　　　*

పౌర్ణమిరాత్రి - శరత్కాలపు టాకాశం కన్నెపడుచు యవ్వనంలాగుంది. ఊరి పొలిమేరల్లో పల్లపుజాగాలో ఉన్న పూరిళ్లన్నీ దూరంనించి ఓ వింత అందాన్ని, ప్రత్యేకతనీ కనపరుస్తున్నాయి. రోడ్డుమీద తొందరగా, ఒంటరిగా, నడుస్తూ పోతున్న ప్రసాదరావుని చూసి సమీపంలోని శ్మశానంలో ఎముకలు వెదుక్కుంటున్న గుంటనక్క పొదల్లోకి పారిపోయింది.

కుటాక్కి అప్పన్న ఇల్లు ఆ వీధి మొదట్లోనే ఉంది. ప్రసాదరావు "గంగీ" అని తలుపు తట్టేడు. లోనించి ఒక స్త్రీ గడియ తీసి తలుపు తెరిచింది.

"మీరా బాబూ! రండి. నేనే మీ ఇంటికాడికి వొద్దామనుకుంటున్నా" అన్నదామె ఆమె చాయ కొరువలుపైనా, శరీరంలో వంపులు జాస్తే! పక్కవాటుగా ముడివేసిన కొప్పులో ఒకే ఒక చామంతి పువ్వు తురిమింది. అతడు కూర్చోడానికి ఒక ముక్కాలు పీట వేసి గదిమధ్య కునికిపాట్లు పడుతున్న హరికేన్ లాంతరువత్తి హెచ్చించింది గదిలో మూలఉన్న నులక మంచం మీద ఒదిగి పడుకున్నాడు చిన్నిగాడు.

"ఏరా చిన్నీ! అదేం, పండగ పూటే వాడలా పడుకున్నాడు?" అన్నాడు ప్రసాదరావు.

"అదే సెబుదామని మీ ఇంటికాడకిప్పుడే బయల్దేరదా మనుకుంటున్నా. ఇయాళ మద్దినాళ మీ రాడికి ఐగురూపాయలనోటిచ్చినారంటగా" అందామె.

"ఆ ఇచ్చేనులే"

"ఆ సొమ్ము బజారుకు తీసుకెళ్ళి అదేందో దిక్కుమాలిన లాటరీలో తగలేసి వాడంట దొంగ సచ్చినోడు" అంది.

ఒక్క నిముషం దాకా ప్రసాదరావు నోటంట మాటరాలేదు. ఆఖరికో దీర్ఘశ్వాస విడిచి "మా ఆవిడెన్నట్టు తప్పంతా నాదేలే. ఇలాటిదేదో అయి ఉంటుందని నేననుకుంటూనే ఉన్నా. పోతే పోయిందిలే వెధవ సొమ్ము. లేరా చిన్నీ. అలా బజారుకు వెళదాంలే" అని మంచందగ్గరికి వెళ్లి చిన్నిగాడిని తట్టేడు ప్రసాదరావు.

"ఆ దొంగయదవని మళ్ళీ బజారుకెందుకు తీసుకెళతారు? ఆడిలాగే ముక్కుతూ పడి ఉండనీయండి" అందామె.


చిన్నిగాడీ మాటలకి మరింత ముడుచుకున్నాడు.

"అబ్బబ్బ నువ్వొకత్తివు పానకంలో పుడకలాగ ఏదో కుర్ర వెధవ. తెలియక చేసేడు. దానికింత రాద్ధాంతం ఎందుకు? లేరాలే. మీ అమ్మ జట్టుండొద్దు. దాన్నకత్తైనా ఇక్కడ వదిలేసి మనిద్దరం పోదాం పద" అన్నాడతడు.

చిన్నిగాడికింతకంటే మంచి అవకాశం మరి దొరకదు. వాడు చప్పున లేచి వాళ్లమ్మ వైపు కొరకొరచూస్తూ కొయ్యకి తగిలించిన కొత్తచొక్కా తొందరగా తొడుక్కున్నాడు

"ఆ డీకే తిరి పాలెంకి జటాక్కకడుతున్నాడంటగా?" అని అడిగింది గంగి ముగుణ్ణి ఉద్దేశిస్తూ.

"అవును మా బావమరదొచ్చేడివాళ"



రంగవల్లి

చిత్రకారుడు: పి. ఎల్. నరసింహమూర్తి.

ప్రసిద్ధ బెంగాలీ నవల

# "పథేర్-పాంచాలీ"

తెలుగు అనువాదం ప్రచురణ

## వచ్చేనెల ప్రారంభం

విభూతిభూషణ వంద్యోపాధ్యాయ రచించిన బెంగాలీ నవల "పథేర్ పాంచాలీ"
అనువాదం ఆంధ్ర వారపత్రికలో సీరియల్‌గా వచ్చేనెల నుండీ ప్రచురిస్తున్నాము.

ప్రచురణ తేదీ కోసం నిరీక్షించండి

## ఊరు నిద్రపోయింది ★

"మరికొత్తిరి కొస్తాడా?" అంది.

"ఏం? వాడు రాకుంటే నీకు నిద్ర పట్టదా?"

"అదేటి బాబూ, కుర్రోడిదగ్గర ఆ పరాచి కాలా?" అంది గంగి చిరుకోపం ప్రదర్శిస్తూ.

ప్రసాదరావు మందహాసం చేస్తూ రోడ్డు మీదకొచ్చేడు. చిన్నిగాడు పాకలో ఉన్న గుర్రానికి వాలుగడ్డి పరకలు వేసి, దానిమెడ ఒకసారి ఆదరంగా నిమిరి చేతులు లాగుకు తుడుస్తూ బయటకొచ్చేడు.

"అప్పన్న ఇవాళరాత్రి అక్కడే ఉండి రేపు పొద్దున్న వస్తాడు. పాపం ఎంత కష్టం!" అన్నాడు ప్రసాదరావు. గంగి తడికె మూసి తలుపు వేసేసుకుంది.

రాజబజాని, సౌకరూ, శ్మశానవాటిక దగ్గర కొచ్చేరు.

"బీడి ముట్టించుకొస్తాను బాబూ" అని చిన్నిగాడు శ్మశానంలో దూరేడు. కొద్ది దూరంలో ఆరుతూ ఆరుతూ ఉన్న చితి లోంచి రెండు నిప్పుకణికలు వేళ్ళతో బయటికి దొర్లించి వాటితో బీడీ ముట్టించేడు. మూడుదమ్ములు గుండెలోకి లాగి గబగబా వచ్చి ప్రసాదరావుని కలుసుకున్నాడు. వీళ్లు కొద్దిదూరం పోగానే పాలా ళ్లోంచి వక్క అక్క అశ్మ్యంభుపుత్రి పోగొట్టుకున్నట్టు మళ్యా మళ్యామని ఆలాపించసాగేయి.

బజారుమలుపు తిరుగుతూనే ఒకాయన్ని ఆపి "జంగమయ్యా! అమ్మవారు యెన్ని గంటలకి ఊరేగుతుంది?" అని అడిగేడు ప్రసాదరావు.

"ఇంకేడ బాబూ! ముప్పైయారు పేటలకి ఆరుపేటలే ఆ తల్లికి ఉపారం పెట్టినారు. మిగతాపేటల మొక్కులన్నీ చెల్లించాల, అమ్మవారి అలకతీరాల-అప్పటి మాటగదా!" అంటూ వెళ్లిపోయేడా ఆసామి.

బజారులోని జనప్రవాహంలో కలిసి పోయేక ప్రసాదరావు, వెన్నెల తమతమ విలువల్ని పూర్తిగా పోగొట్టుకున్నట్లయింది. రథాలమీది పురాణ పురుషుల బొమ్మల్ని చూస్తూ నడుస్తున్న చిన్నిగాడితో ప్రసాదరావు అన్నాడు. "ఏరా చిన్నీ, నేరుగా బంగారయ్య బట్టల దుకాణానికి వెళదాం. అక్కడో చీర కొని నీకిస్తాను అది మా ఇంటికి తీసుకెళ్ళి అమ్మగారి కిచ్చేయ్. అక్కడే భోంచేసి అమ్మగారికి సాయంగా అరుగుమీద పడుకో. నేనివాళ రెండో ఆట సినీమాకి వెళుతున్నాను."

"అలాగే బాబూ" అన్నాడు చిన్నిగాడు.

రథాలన్నీ దాటేక బజారులోని దొమ్మి కాస్త పల్చబడింది. కొద్దిదూరంలో బంగారయ్య బట్టలదుకాణం కనిపిస్తోంది.

"అదిగో—ఆడేబాబూ" అన్నాడు చిన్నిగాడు ప్రసాదరావు చెయ్యి పట్టుకుని.

ఎవడురా? అని ప్రసాదరావు వాడు వేలు చూపిస్తున్న వైపు తలతిప్పేడు.

"రండి బాబూ రండి. లక్కీ ఛాన్స్, లక్కీ ఛాన్స్, వేడకి అయిదు వేడలు - పావలాకి అయిదు పావలాలు - అయిదు రూపాయలకి పాతికా - తంత్రం లేదూ మంత్రం లేదూ. మీ చేతుల్తోనే కవర్లు తీయండి. లక్కీ ఛాన్స్. లక్కీ ఛాన్స్."

అదేస్థలం - అదే జనం. ప్రసాదరావు కొన్ని ఘడియలు తటపటాయించి ఆ దుకాణం వైపు మెల్లిదిగా అడుగులు వేసుకుంటూ నడిచేడు.

"గుడ్ నైట్ సార్." అన్నాడు కాని సైబు వీరాస్వామి కాలుస్తున్న బీడీ ఆఖరు దమ్ము లాగి బయటకి పారేసి.

"ఏమోయ్ వీరాస్వామీ! మామూలు రులో ఉన్నట్టున్నావ్?" అన్నాడు ప్రసాదరావు.

"పండగ కదు బాబూ! అందుకని వకీల స్పెట్టరు గోరు మన నరిసిగాడికి ఈ ఒక్క రాత్రికి పెర్మిషన్ ఇచ్చేరు. అయినా లాటరీ లేని పండగ ఏం పండగా అంట! చూడండి,

# ★ ఊరు నిద్రపోయింది ★

జనమంతా ఎలా సరదాగా ఆడుకుంటున్నారో!" అన్నాడు వీరాస్వామి.

"ఆ! ఆ! అదే చూస్తున్నా. ఏమండోయ్ జగన్నాథంగారూ!"

జగన్నాథం గారికి వినిపించినట్టు లేదు. ఆయన "ఆ రెండో నంబరు మీద నాలుగు రూపాయలూ ఇలా ఇయ్యవోయ్" అంటున్నాడు. ప్రసాదరావు ఆయన దగ్గరకి వెళ్లి భుజం మీద తట్టేడు. జగన్నాథం ఉలిక్కిపడి వెనక్కి తిరిగి ప్రసాదరావుని గుర్తుపట్టగానే ముఖం ఎర్రగా చేసేసుకున్నాడు.

"చూసేరా జగన్నాథం గారూ! ఇంత రష్‌లో కూడా మనం మళ్ళీ కలిసేం!" అన్నాడాయన వ్యంగ్యంగా.

జగన్నాథంగారు ఏదో సమాధానం ఇవ్వబోయి ఏమీ తోచక ఆఖరి ప్రయత్నంగా ఇకిలించి ఓ నవ్వు పారేసేరు. ప్రసాదరావుకూడా అలాగే ఇకిలించి "ఇప్పటివాకా ఎంత గెలిచారేమిటి?" అన్నాడు.

"గెలవడమేమిటి బాబూ! ఈ దొంగ నామాదిగోళ్ళు నాకాడవున్న మీ అయిదు రూపాయలూ అయిదు నిముషాల్లో గోరికేసినారు." అన్నాడు చిన్నిగాడు కోపంగా.

"పోనీవోయ్. సరిగ్గా కట్టడం చేతకాకపోతే సరి. నేనూ సాయంత్రం సొమ్ము పోగానే అలాగే అనుకున్నాను. అసలు కీలకం ఇప్పుడు తెలిసింది. ఏదీ, ఇహ నా దగ్గర సొమ్మెవడు తీసుకెళ్తాడో చూస్తాను." అన్నాడు జగన్నాథం.

"ఆ, అలాగా! అయితే ఇప్పుడే నంబరు రాస్తుందో చెప్పండి చూదాం" అన్నాడు ప్రసాదరావు

"ఏదీ ఓ రూపాయి మూడో నంబరులో పెయ్యండి" అన్నాడు జగన్నాథం. ప్రసాదరావు పర్సులోంచి ఒక రూపాయితీసి మూడో నంబరులో ఉంచేడు.

"మూడు ఆర్లూ, రెండు మూళ్ళూ" అన్నాడు నరసయ్య కవరు విప్పిన తర్వాత. ప్రసాదరావు ఆశ్చర్యపడ్డాడు. తన రూపాయికి మరో రెండు రూపాయలు వచ్చేయి.

"ఏం, ఇప్పుడేమంటారు?" అన్నాడు జగన్నాథం.

"ఆ! అదో చేతిలోని రాయి మళ్లీ చెప్పండి చూదాం?" అన్నాడు ప్రసాదరావు.

"అలాగా! ఏదీ, ఈసారి పదో నంబరులో కట్టండి" అన్నాడు జగన్నాథం. పదో నంబరులో ఆ మూడు రూపాయలూ ఉంచేడు ప్రసాదరావు.

"రెండు ఒకట్లూ, రెండు ఎనిమిదులూ, ఒక పదీ" అన్నాడు నరసయ్య.

ప్రసాదరావు రూపాయి ఇప్పుడు ఆరు రూపాయలయింది. "భేష్. ఒప్పుకున్నానండీ జగన్నాథంగారూ. మరి వెళ్తాను. గుడ్ నైట్" అని అక్కడినించి ఆలోచిస్తూ కదిలేడు ప్రసాదరావు.

"అరెరె. ఇలా వచ్చేరో లేదో అప్పుడే వెళ్ళిపోతున్నారా?" అన్నాడు జగన్నాథం.

"అవునండీ కొంచెం పనుంది" అన్నాడు ప్రసాదరావు ఈమాటలు జగన్నాథం వినిపించుకోనేలేదు. ఆయన అప్పుడే "అదేమిటోయ్. ఆ రెండు రూపాయలూ అయిదులో పెట్టమంటే ఆరులో పెట్టేవ్? మార్చు మార్చు" అంటున్నాడు నరసయ్య లెఫ్టినెంటు రంగడితో. ప్రసాదరావు అలా ఆలోచిస్తూనే రోడ్డుమీదికి వచ్చేడు. "ఒరే చిన్నీ"

"బాబూ."

"ఇదిగో. ఈ ఆరు రూపాయలూ తీసుకుపోయి ఖర్చు పెట్టుకో. ఇంటికిమాత్రం వేగంగా వెళ్లు. ఏం?"

"మరి మీరో?"

"నువ్వు పో. నేను తీసుకొస్తాను"

చిన్నిగాడికి మరి రెండోసారి చెప్పాల్సిన పనిలేదు. వాడు ఎదురొస్తున్న జనాన్ని తోసుకుంటూ ఆ మూకలో కలిసిపోయేడు. చిన్నిగాడు వెళ్ళినవైపే దృష్టి ఉంచి కళ్లజోడుతీసి తాపీగా అద్దాల్ని తుడుస్తూ నిల్చున్నాడు ప్రసాదరావు

"నాలుగు ఆర్లూ, ఒక ఏడూ....కట్టండి బాబూ కట్టండి రూపాయికి అయిదు రూపాయలూ - పదిరూపాయలకి ఏభై - లక్కీ ఛాన్సు - లక్కీ ఛాన్సు" అని వినిపిస్తోందతనికి సమీపంనుంచి......

* * *

నింగిమీది చందమామ అప్పుడే దిగజారుతున్నాడు. ఊరంతా వెన్నెల కప్పుకొని నిద్రపోతోంది "ఇంటిముందరా నిక్కుడు చెట్టూ, ఎట్టగో తపో సాగకు కొడ—కొమ్మ కొమ్మా సోకకుండా ..." అని గొంతెత్తి పాడుతూ వస్తున్నాడు రంగడు.

"ఒరే రంగా! పల్లకుండవేస్. మన గ్రామం లోని ఆడదెయ్యాలుగాని నీ పాట యిన్నాయంటే నీ వెంట వస్తాయి సుమా" అన్నాడు నరసయ్య. మాదిగోడు విరగబడి నవ్వేడు.

"మరి నరసయ్యా! తం తక తాం డో కానీయ్. బాగా నలితోంది. గూడేనికి పోతా!" అన్నాడు నాలుగోవాడు.

"అలాగే నేస్. ఇదిగో. ఈ సంచీ పట్టు. ఆ జావిత్తెట్టుకుంది నమూనా పోతోంది. నాకు వేడవడుతుంది వెల్లించుకొస్తాను" అని నరసయ్య చేతిలోని రెండు సంచుల్లో ఒకటి వాళ్ళకిచ్చి రెండో సంచీతో ముందుకు సాగేడు. రోడ్డుమీద పడుకున్న పిచ్చికుక్కొకటి ఆ చేతిలోనిదేదైనా తినబడి పదార్థమేమోనని ఒక్కసారి లేచి, వళ్ళు ఝాడించి, తోక ఆడిస్తూ అతడివెంట పడ్డది. పరాశరి జట్కా అప్పన్న యింటికెళ్లి "గంగీ, గంగీ" అన్నాడు మెల్లిగా, తలుపుసందులో నోరుంచి లోనుంచి కొంతసేపటికి వరకూ ఏ అలజడీ లేదు. "వోరది? నరిసిగా?" అంది ఆఖరికి గంగి.

"ఆ ఆ! నేనే" అన్నాడు నరసయ్య. మళ్లీ కొంతసేపు నిశ్శబ్దం. కుక్క మంచం క్రిందుంది. గంగి మెల్లగా సగంతలుపు తీసి "ఏటిరా" అంది.

"పంతులున్నాడా?" అన్నాడు నరసయ్య గంగి ఊరుకుంది.

"నా జోలా లోపలికి రమ్మను" అన్నాక రెండో చీకట్లో. వెన్నెలలో నించి వచ్చిన నరసయ్యకి లోపల బొత్తిగా ఏదీ కనుపించడం లేదు. రెండు నిముషాలు లోనికి వెళ్లి కాళ్లలో పట్టుకున్నాడు పంతులు పాదాలు తన్నేడు.

"ఏరా! కళ్లు కనిపించడం లేదేమిటి? నీ కిక్కడికి రావద్దని ఎన్నిసార్లు చెప్పేను?"

"తమ రింటికెళితే చిన్నిగాడు మీరు రెండో ఆట సినిమాకి యెళ్లేరని చెప్పేడు. అందుకని యెంటనే ఇక్కడికి వచ్చేనండి. మరి రేత్తిరి సొమ్ము నాకాడ ఉంటే ఖర్చయిపోద్దని..."

"ఏదీ, తే. ఆ సంచీ ఆ మూలకి పెట్టు. వాళ్ళందరికీ పంపకం చేసేవా?"

"నిత్తెం నిత్తెం. ఆ పై బత్తెం యీరాసామి అప్పుడే పట్టుకెళ్లినాడండి ఆ బాబతంతా."

"సరే నువ్వెళ్లు. అప్పుడప్పుడూ కనిపిస్తుంటేం?"

"ఎంతమాట! తమరి కొలువు నే చెప్పాలా కాదన్నాను? దండాలు సామీ."

"మంచిది."

తలుపు వేసుకోడానికి వచ్చిన గంగికి కన్నుగీటి శ్మశానం వైపు దారితీసేడు నరసయ్య. అతని ఈ త్రిచేష్టలు చూసి ఊర కుక్క ఒకసారి అరిచి మళ్ళీ రోడ్డు కడ్డంగా పడుకుంది. "ఇంటిముందరా నిక్కుడు చెట్టూ, ఎట్టగో తపో సాగకు కాదా .." అని బొంగురుగా పాడుతున్నాడు సమీపంలోనే రంగడు. ఊరు మాత్రం నిద్రపోతోంది. ★